# న్యాయపీఠం క్రింద......

బొల్లిముంత నాగేశ్వరరావు

**ఎస్. పి. గారు** ఇన్స్పెక్షన్‌కు వస్తున్నారని తెలిసినా తోట్లవల్లూరు పోలీసు స్టేషన్ యస్. ఐ. గారు ఏమంత గాభరా పడలేదు. సబ్ ఇన్స్పెక్టర్ నెలరాయుడికి ఇలాంటివి ఎన్నో జరిగి నయ్. ఎంతో అనుభవ ముంది. పోలీస్‌గా ప్రారంభ మైన ఆయన ఉద్యోగ జీవితం హెడ్‌కానిస్టేబుల్ ప్రమోషన్ తీసుకుని యస్. ఐ. వరకూ పాకింది. ఇప్పుడు మరలా ప్రమోషన్ లిస్టులో ఉన్నాడు. ఈ ఇన్స్పెక్షన్‌లోకూడా యస్. పి. రికమెండ్ చేస్తే సి. ఐ.గా మారిపోతాడు. అప్పుడు ఆ నో సర్కిల్‌కు అధిపతి.

నెలరాయుడు ఆరడుగులకు పైగా ఎత్తు ఉంటాడు. మనిషికి తగ్గ లావు. ముఖం గంభీరంగా ఉంటుంది. దానికి తగ్గట్టు గుబురుగా, నల్లగా ఉండే మీసాలు నిర్వర్తించే ఉద్యోగానికి ఒక నిండు దనాన్ని సంతరించి పెట్టాయి. కళ్ళు గుండ్రంగా వలిత్తికాయల్లా ఎరుపు జీరలతో చూసే వారికి భయంగా కనిపిస్తాయి.

నెత్తిమీది వెంట్రుకలు పూర్తిగా రాలిపోయినా, ఇంకా మీసాలు నల్లగా నిగనిగ లాడుతూనే ఉన్నాయి. నెలరాయుడు నిలువు టద్దం ముందు నిలబడి ఆ విషయాన్ని అనేక సార్లు గర్వంగా చూసుకునే వాడు. నెత్తిన టోపీ ఉంటుంది కాబట్టి తన బట్ట తల కనిపించదు. ఫలితంగా తన వయసు సగం దాక్కుంటుంది. శరీరం దృఢంగా ఉంది కాబట్టి కండరాల బిగుతుల్లో కుర్రతనం కనిపిస్తుంది. బుగ్గలు నున్నగా బూరెల్లా ఉన్నాయి కాబట్టి తను వలబై తొమ్మిదేళ్ళ కుర్రవాడు!

ఇప్పుడొచ్చే కుర్ర యస్. పి. లకు ఏం అనుభవ ముంది కనక ఏవో పరీక్షలు రాసి నేరుగా వస్తున్నారు.

తన కైతే ఎంత జీవితానుభవం. ఎన్ని లాఠీ చార్జీలు జరిపి ఎందరివో బాదాడు. ఐదారు కాల్పుల్లో కూడా పాల్గొన్నాడు. ఏ డెనిమిది మంది తన తుపాకీ దెబ్బలకి చచ్చిపోయారు! ఎందరు బజారు జేబు దొంగలు, మరెందరు చిల్లర నేరస్థులు తన చేతి కింద మర్దన చెయ్యబడ్డారో ఎవరు లెక్కించారు కనక!

ఎన్ని వేశ్యా గృహాల మీద తను దండెత్తి ఎందరు ఆడవాళ్ళను జుట్టు పట్టుకు పోలీస్ స్టేషన్‌కు లాక్కొచ్చి...

ఈ అనుభవాలతో పని లేకుండా పరీక్షలు రాసి నేరుగా పై పదవుల కెళుతున్నారు. నెలరాయుడికి కొస్తంత బాధకూడా కలిగింది.

ఇన్స్పెక్షన్ కంతా సిద్ధమయింది. పోలీస్ స్టేషన్ నీట్‌గా ఉంచారు. అంతా గంజి దట్టించిన ఇస్త్రీ యూని ఫాంస్‌లో నిక్కచ్చిగా, నిటారుగా నిలబడి యస్. పి. గారికి శాల్యూట్ చేసే క్షణం కోసం వూపిరి బిగపట్టి ఎదురు తెన్నులు చూస్తున్నారు.

హెడ్‌కానిస్టేబుల్ రికార్డు మొత్తం రెడీ చేశాడు. ఒక్క కేసుకూడా పెండింగ్‌లో కానీ, ఎంక్వయిరీలో కానీ లేదు. నేరస్థు లంతా కోర్టుల కప్ప జెప్ప బడ్డారు.

యస్. పి. మకాం చేసేందుకు సీనస్ లాడ్జిలో ఐదో నెంబరు రూం బుక్ చెయ్యబడింది. వెంకయ్య మిలిటరీ హోటల్‌కు ముందుగానే నెలరాయుడు చెప్పాడు. బ్రాయిలర్‌చికిన్, పలావు, ప్రాన్స్ వేపుడు, ఇంకా ఏమైనా ఉంటే స్పెషల్...అడిగిన వెంటనే పంపేందుకు రెడీగా ఉండాలని. వెంకయ్య సరే నన్నాడు.

ఎస్. పి. కుర్రవాడు.

నెలరాయుడి మనసు మెరుపు తీగలాంటి ఆలోచన కూడా చేసింది. పేదరికం కారుమబ్బుల్లో, బాధల సంఘర్షణలో మెరుస్తూ తన దృష్టిలోకి వచ్చిన ఒక మెరుపు తీగ మనసులో మెరిసింది. సమయానికా ఆలోచన వచ్చినందుకు నెలరాయుడి ముఖం పూర్ణ చంద్రబింబంలా గుండ్రంగా అయ్యింది.

• • • •

అనుకుంటున్న యస్. పి. రానే వచ్చాడు. మనిషి ఆరడుగులకు పైగా ఉన్నాడు. అంతలావూ, సన్నమూ కాకుండా మధ్యస్థంగా ఉన్నాడు. కళ్ళు విశాలంగా గుండ్రంగా ఉన్నాయి. ముఖంలో ఆకర్షణ అందమైన ఆడపిల్లలకు యస్. పి. వేషం వేసి, ఇన్స్పెక్షన్ కోసం తన స్టేషన్ మీదకు పంపారేమో నని నెలరాయుడు మనసులో పదేపదే అనుకున్నాడు.

చిటపట లాడాల్సిన యస్. పి., మాటకీ మాటకీ మధ్య ఒకటే చిరు నవ్వు పరాన్నయినా వాడాల్సిన యస్. పి. సౌమ్యంగా, చక్కగా మాట్లాడుతున్నాడు. నెలరాయుడికి తెలువెల్లా ఆశ్చర్యం కలిగింది.

"లాడ్జిలో రూమ్ బుక్ చేశాం సార్."

"ఎందుకు?"

నెలరాయుడికి అయోమయ మయ్యింది. తన దీర్ఘకాలిక అనుభవంలో రూమ్ ఎందుకన్న యస్.పి.ని మొదటిసారిగా చూశాడు. ఆ ప్రశ్నకు సమాధానం తన ఉద్యోగ నిఘంటువులో ఎక్కడ వెదికినా పదాలుగా కూడా దొరకదు. నెలరాయుడు నీరు కారిపోయాడు.

కుర్ర యస్. పి. అడిగిన మరో ప్రశ్న:

"ఇక్కడ మంచి హోటల్స్ ఉన్నాయి కదూ?"


"ఉన్నాయ్, సార్. వెంకయ్య మిలిటరీ హోటల్ అని మంచిదుంది. మీల్స్ ఏర్పాటు చేశాం."

"మీరా శ్రమ తీసుకోవద్దు. నేనే వెళ్ళి భోజనం చేసి వస్తాను. అందుకయ్యే చార్జెస్‌కూడా నేనే భరిస్తాను. దయచేసి మీరు నే చేసే ప్రయత్నం కూడా చెయ్యవద్దు."

నెలరాయుడి గుండె గతుక్కుమంది.

ఇన్స్పెక్షన్‌కొచ్చిన యస్.పి.గారు భోజనం ఖర్చు తనకు తానుగా భరించటమా? నెలరాయుడికి కొస్తంత తల కూడా తిరిగిపోయింది.

"అదికాదు, సార్. ఏర్పాటు చేసేం... ఈ సారి కలా పోనీండి" నెలరాయుడు గొణిగాడు.






"హోటల్ వాళ్ళే మవ్వా ఏర్పాటుచేసింది."

"హోటల్ వాళ్ళే ననుకోండి. కానీ చార్జీస్ మేమే పే చేశాం."

"అదే అక్కర్లేదంటున్నాను. ఒక వేళ మీరు విడిగానే పే చేస్తే ఎంతయినదో చెప్పండి. నే నిస్తాను."

"అసలలా అంటే మేం ఏం చేయగలం."

"మీరుగా ఏం చెయ్యొద్దనే నే నలా అంటున్నాను." యస్. పి. గట్టిగా అనేసరికి నెంరాయుడికి నోట మాట రాలేదు.

లాడ్జి రూం ఎందుకన్నాడు. తన మీల్స్ ఖరీదు తనే భరిస్తా నన్నాడు. ఇంత నిర్మొహమాటంగా మాట్లాడటం, క్లుప్తంగా మాట్లాడటం, బూతుల్లేకుండా మాట్లాడటం, అదీ మన్నితంగా మాట్లాడటం—నెంరాయుడి కదేదో సినిమాల్లో తను నిజ జీవితానికి విరుద్ధంగా కనిపించే యస్. పి. లాగా తోచాడు.

కాంప్ క్లర్క్ బెల్లం కొట్టిన రాయిలా నిలుచున్నాడే తప్ప ఆయన కేది కావాలి, ఇది కావాలని ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. గుమాస్తా శిలా ప్రతిమలా ఒక దరిని నిల్చున్నాడు. డ్రైవరు జీపు వదలి ఒక్కడుగు కూడా ఇటు స్టేషన్ వైపుకి వెయ్యలేదు.

"మీరంతా ఫ్రీగా ఉండండి. క్రమ శిక్షణ శరీరానికి కాదు. మనసుకు. నా ముందు మీరలా శిలా ప్రతిమల్లా నిలబడటం నాకు ఇష్టం ఉండదు" యస్. పి. అన్న కొత్త మాటలు.

నెంరాయుడికి అప్పుడు అనుమానం వచ్చింది—

"వచ్చింది యస్. పి. నా, కాదా అని. కాంప్ క్లర్క్ తెలిసినవా డవటంతో అనుమానాన్ని వెంటనే విరమించుకున్నాడు.

ఈ మాటల్తో పోలీసులు, హెడ్ కానిస్టేబులు, నెంరాయుడు మరింతగా బిర్ర బిగుసుకుని నిలబడ్డారే తప్ప ఒక్కరూ ఆయన కోరిన ఫ్రీ మూమెంట్ లోకి రాలేదు.

యస్. పి. నవ్వుకున్నారు.

"సరే ... ఇన్స్పెక్షన్ మొదలెడదామా?"

"లాడ్జిరూం తమరికి వీలుగా ఉంటుంది, సార్. అక్కడికే మేం అన్నీ తీసుకువస్తాం!" నెంరాయుడు శాల్యూట్ చేసి మరీ చెప్పాడు.

యస్. పి. అర్థంగా తలూపాడు.
నెలరాయుడు ఊరట లాభం తీసుకున్నాడు.

•　•　•　•

యస్. పి. ఉపేంద్రనాథ్ కేసు లన్నింటినీ కూలంకషంగా పరిశీలిస్తున్నాడు. ప్రతి కేసులోనూ ముద్దాయిని మూడు రోజులు తిరక్కుండా నే నెలరాయుడు పట్టుకుని కేసు ఫైల్ చేస్తున్నాడు.

ఉపేంద్రనాథ్‌కు అంతా ఆశ్చర్యంగా ఉంది. నెలరాయుడి నేర్పరితనానికి, నేరస్థుల్ని పట్టుకు కోర్టు కప్పగించిన తీరుకు అతన్ని అభినందించకుండా ఉండలేక పోతున్నాడు. నిప్పులు కురుస్తాయనుకున్న నెలరాయుడి నెత్తి మీద పొగడ్తలు పూల వర్షంలా కురవటంతో ... స్టేషన్ వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. బిగ్గర బిగుసుకుని ఎటెంషన్లో నిలబడ్డ పోలీసు లందరూ గాలి ఫ్రీగా పీల్చటం మొదలుపెట్టారు. ఫ్రీగా కదులుతున్నారు కూడా!

ఈ లోగా యస్. పి. గారు రామిరెడ్డి గారింట్లో దొంగతనం జరిగిన ఫైలు తీసుకు రమ్మన్నారు.

"అది క్లోజు చేశాం, సార్. నేరస్థుడు కూడా జైల్లో ఉన్నాడు." నెలరాయుడు అన్నాడు.

"ఉన్నాడు తెలుసు ..." ఉపేంద్రనాథ్ అన్నాడు. ఆయన అలా అంటున్నప్పుడు ముఖంలో కొద్దిగా సీరియస్ నెస్ చోటు చేసుకుంది. నెలరాయుడు కొద్దిగా గాభరా పడ్డాడు. ఆ కేసు తాలూకు సంఘటనలు మనసులో మెదిలాయి.

•　•　•　•

రామిరెడ్డిగారు అక్కడికి సమీపంలో ఉన్న పేర్లపాలెం భూస్వామి. ఆయనకు ముప్పై ఎకరాల మెట్ట, పందెకరాల మాగాణీ ఉంది. ముప్పయి ఎకరాల్లో నిమ్మ తోటలు లక్షల రాబడిని ఆయనకు సమకూర్చి పెట్టాయి. మాగాణిలో సంవత్సరానికి రెండు పంటలు పండిస్తారు. ఆయన ఇటీవలే సమితి ప్రెసిడెంటుగా నిలబడి జనం వోట్లతో గెలిచాడు. స్థానిక యం. ఎల్. ఏ. దగ్గర నుండి మంత్రుల వరకూ ఆయనకు అతిసన్నిహితంగా ఉంటారు.

ఆయన ఏ విందు ఏర్పాటు చేసినా తన నిమ్మ తోటల్లోనే పై అధికారులకు చేస్తూ ఉంటాడు.

నిమ్మతోట మధ్య ఆయన సరదా కోసం రెండు అంతస్థుల భవనం కట్టుకున్నారు. అది తెల్లగా తన రంగు టద్దాల కళ్ళతో తోటల్ని కాపలా కాస్తున్నట్టు నిటారుగా నిలబడి చూస్తుంటుంది!

క్రింది అంతస్థులో పనివాళ్ళు మాత్రం ఉంటారు రెడ్డిగారు పై అంతస్థులో ఉంటారు. అదీ విందులూ, వినోదాలప్పుడు మాత్రమే ఉంటాడు.

అందరు ఉద్యోగులకన్నా పోలీసులంటే ఆయన కెంతో ఇష్టం. యస్. ఐ. దగ్గర నుండి యస్. పి. వరకూ ఆయన కెంతో అభిమాన పాత్రంగా ఉంటారు. నిమ్మ తోటల మధ్య నెలకు రెండుమూడు పర్యాయినా వారికి విందులు జరుగుతుంటాయి.

అలాంటి రామిరెడ్డి గారింట్లో దొంగతనం జరిగింది.

ఆ సమయంలో రామిరెడ్డిగారు ఇంటి దగ్గర లేరు. హైదరాబాద్ వెళ్ళి పోయారు. విషయం తెలిసి హుటాహుటిని ఇంటికి చేరారు.

ఇంటి దగ్గర మనుషులు గాభరాపడిపోయారు. కొందరు ఇదేదో నక్సలైట్ల చర్య అన్నారు. మరి కొందరు కాదన్నారు. అసలు పదిఇద్దరే అని ఇంట్లో వాళ్ళు చెప్పారు. వాళ్ళు కత్తులు చూపి బెదిరించారనీ, గత్యంతరంలేక కేకలు వెయ్యటానికి వీలులేక బీరువా తాళాలు ఇవ్వటం జరిగిందని అగాంతకులంతా ముసుగుల్లోనూ, మనీ బేకర్ రూపంలోనూ ఉండటంతో ఎవరికీ చిల్లర... కని అట్టే పెట్టుకున్న ముప్పయి వేలూ తీసుకుని మెరుపుల్లా మాయమై పోయారని చెప్పారు.

రామిరెడ్డిగారింట్లో దొంగతనం అని తెలిసి, పత్రికా విలేఖరుల దగ్గర నుంచి పోలీసుయంత్రాంగం అంతా దిగింది!

కేసు నెలరాయుడు టేకప్ చేశాడు. నేరస్థుల్ని నిముషాల మీద పట్టిస్తానని యస్. పి. గారి ముందూ, ఎం. ఎల్. ఏ. గారి ముందూ, రామిరెడ్డి గారి ముందూ గట్టిగా వాగ్దానం చేశాడు.

ఆనకూడదని నిశ్చయించుకున్నాడు.

ఎం. ఎల్. ఏ. గారు చెప్పుకు పోతున్నారు.


"దీన్ని మనం సవాల్‌గా తీసుకోవాలి. వెంటనే నేరస్థుల్ని పట్టి కోర్టుకు అప్పజెప్పాలి. అప్పుడే ఈ దేశంలో న్యాయం బతుకుతుంది. చట్టం చిరంజీవి అవుతుంది. ఈ విషయంలో అధికార్లతో, పోలీసులతో ప్రజలు కూడా సహకరించాలి. ఈ రోజు రామిరెడ్డి అయ్యాడు. రేపు మీలో మరొకరు ఈ దోపిడీకి గురవుతారు."

ఎం. ఎల్. ఏ. గారు తన ఉపన్యాసాన్ని అలా కొనసాగించుకుంటూ పోయాడు. అందరూ ఎటెంటివ్‌గా విన్నారు.

చాలామంది తమ కోపాన్ని రామిరెడ్డిగారిముందూ, ఎం. ఎల్. ఏ. గారి ముందూ తీవ్రస్థాయిలో ప్రకటించారు.

•　•　•　•

రెండు రోజు లయ్యింది. నేరస్థుడి జాడ నెల




ఆ సాయంత్రం నిమ్మ తోటలో జరిగిన విందుకు రామిరెడ్డిగారికి నాలుగువేల రూపాయల దాకా అయ్యింది.

ప్రజలు ఎన్నుకున్న తనకు, చిన్న సైజు పాలనా యంత్రాంగాన్ని నడుపుతున్న తనకు ఈ దొంగతనం అవమానంగా రెడ్డిగారు భావించారు. అదే విషయాన్ని గట్టిగా అక్కడి పోలీసులతో అన్నారు. పోలీసులు కూడా అదే అన్నారు. యం. ఎల్. ఏ. గారు అంతకంటే ఎక్కువే అన్నారు.

"... ఇది సహించరాని విషయం. రామిరెడ్డిగారికే ఈ సమాజంలో సెక్యూరిటీ లేకపోతే ఇక సామాన్యులు ఎలా బతుకుతారు. వారి ఇళ్ళల్లో ఏ వస్తువు లుంటాయ్. ఏం దబ్బుంటుంది. ..."

సామాన్యుల ఇళ్ళల్లో వస్తువులూ, డబ్బు ఉండదుగదా. వాళ్ళకు దొంగతనాల భయమేముంటుంది—ఎవరో మనసులో అనుకున్నారు. పైకి అందా మనుకున్నాడు గానీ, మాట్లాడేది ఎం. ఎల్. ఏ. కాబట్టి ... ఉత్తరోత్రా అవసరాలుంటాయ్ కాబట్టి

రాయుడికి అంతు చిక్కలేదు. ఎస్. పి. గారి ముందూ రామిరెడ్డిగారి ముందూ చేసిన ప్రకటనకు మరో క్క రోజే గడువుంది. నెలరాయుడికి అయోమయ మయ్యింది. పాత కేడీల నందరినీ వరుసబెట్టి బాదినా ప్రయోజనం లేకపోయింది. ఎవరూ మాకు తెలీదంటే మాకు తెలీ దన్నారు.

చిన్న చిన్న చిల్లర దొంగతనాలు తప్ప, ఇంత పెద్ద పనులు మాకు చేతకావని వాళ్ళంతా నెత్తీ నోరూ కొట్టుకున్నారు. నెలరాయుడిని కాళ్ళావేళ్ళా పడి బతిమలాడుకున్నారు.

నెలరాయుడు వాళ్ళందరినీ బాదీ బాదీ నీళ్ళు కారిపోయాడు. ఏం చెయ్యటానికీ తోచటేదు. పాత కేడీల్లో ఎవరూ కాదనేది తేలిపోయింది. కొత్తవాళ్ళు దొరకటం కష్టమైన పని. చాలా ఆలస్యం జరుగుతుంది. యస్. పి. నుండి వత్తిడి వస్తుంది. రామిరెడ్డి గారు తన వంక ప్రశ్నార్థకంగా చూస్తాడు. తన వివేకాన్నీ, ఎఫిషియన్సీని అనుమానంగా చూస్తాడు.

నెలరాయుడి మనసులో తళుక్కున వారాయణ

మొదిలా డు ఇదివరలో పెద్ద పెద్ద దొంగతనాలు చేసి ఇప్పుడు మానుకున్నాడు. ఎందుకని మానే కున్నావురా అని అడిగితే—

దొంగతనం, జైలు జీవితం విసిగిపోయి.ఎవీ కష్ట పడి బ్రతకాలని నిర్ణయించుకున్నాననీ చెప్తున్నాడు. అదేమంటే పెళ్ళికూడా చేసుకోబోతున్నాననీ అంటు న్నాడు.

నెలరాయుడు ఆలోచించాడు.

పెళ్ళిచేసుకోబోతున్నానని అంటున్నాడు కాబట్టి వాడికి మనీ అవసరమై ఉంటుంది.

•　•　•　•

"నిజం చెప్పు. మ వ్వెరగవా?" నెలరాయుడు మరోసారి గద్దించాడు.

"నేనెరుగుండా యన్నీ తవరూ ఎరుగుండారండీ! ఇదిమాత్రం నాను సెయ్యలేదు. ఇదే కాదు. ఏ దొంగ తనవూ నాను సెయ్యను. నాను పెళ్ళిచేసుకోవాలండీ మా మేనత్త కూతురుంది సూడండి బాబూ దానికి దొంగతనాలంటే ఇష్టం లేదు. నాను దొంగగా ఉండంత కాలవూ నా ముకం సూడనంది బాబు గోరూ. ఇప్పుడే దానికి గురి కుదిరినాది. మళ్ళా తవరు నన్ను దొంగను సేసి తీసుకొచ్చేరు. నన్ను వదిలెయ్యండి" నారాయణ గట్టిగా అన్నాడు ప్రాదేయ పూర్వకంగా.

ఎక్కడికిరా నిన్నొదిలేది. ఈ దొంగతనం నువ్వే చేశావు. కాదంటే మక్కె లిరుగుతాయ్. నువ్వే మాత్రం ఎదురు తిరిగినా నీ మేనత్త కూతురు ఈ సేషన్‌లో ఉంటుంది. పిటపిటలాడే పిల్ల పోలీస్ స్టేషన్‌కి వస్తే ఏమవుతుందో నీకు తెలుసు."

ఇది సాలా అన్నేయం".

నోరుమూయ్! నా కొడక! ఏదిరా అన్యాయం. నువ్వు దొంగతనం చెయ్యడం న్యాయమూనూ, నేను పట్టుకుంటే అన్యాయమూనా, చెప్పరా, సొమ్ము లెక్కడ దాచావో."

నాను సొమ్ములు దాచేనా?"

నువ్ గాక నేను దాచేనా?"

మాం తెచ్చిన సొమ్ములన్నీ తమరే దాచేరు. గురుతు తెచ్చుకోండి."

నా కొడక. ఇంత కాడికి వచ్చావా?"

నారాయణ వీపు మీద బలంగా లాటీదెబ్బ పడింది నారాయణ కింద పడ్డాడు. కింద పడ్డ నెలరాయుడు కర్కశంగా ఒక తన్ను తన్నాడు. మరో పక్క హెడ్‌కానిస్టేబుల్ తుపాకి మడంతో ఒక పోటు పొడిచాడు. పొడిచి అన్నాడు.

"వీడి పొగరు ఇలా కాదు, సార్!"

"మరెలా?"

"వీడు దొంగతనాల్ని ఎందుకు మానుకున్నానని చెప్తున్నాడు."

"పెళ్ళిచేసుకోవటానికి."

"ఆ పెళ్ళి ఎవర్తో."

"వీడి మేనత్త కూతురని చెప్పేడుగా."

"అదే, సార్ ... దాన్ని తీసుకొస్తే వీడు మాట వింటాడు. చెప్పమన్నట్టు నిజం చెప్తాడు."

చెప్పమన్నట్టు నిజం చెప్తాడు— నారాయణ అర్థం చేసుకున్నాడు. నెలరాయుడికి నేరస్థులు దొరకలేదు. కేసుతో తనమా, మరొకడినే తప్పని సరిగా ఇరికిస్తాడు. ఫలితంగా మరలా కొంతకాలం జైలు. అంగీకరించకుండా ఎదురు తిరిగితే—వూహించ రాని కిరాతకం జరిగిపోతుంది. తన మేనత్తకూతురు రాములమ్మ ... వీళ్ళపాల పడకూడదు. దానికోసమైనా తాను ఈ కేసు అంగీకరించితీరాలి.

నారాయణ మనసులోకి వచ్చిన వూహలసారాంశం. వెంటనే లేచి నిలబడ్డాడు.

"సరే ... కానీండి."

"ఏమిటిరా?"

"నేనే ఈ దొంగతనం చేసేను. మీరు సెప్ప మన్నట్టల్లా నిజం కాదు నేను సెప్పేది. అబద్దమే సెప్తాను. నాయం కాదు నాకు జరిగేది. అన్నేయమే జరుగుతది. కానీండి"

"అమ్మ నా కొడుకు ... దారికొచ్చినట్టున్నాడు." నెలరాయుడు నిట్టూర్చాడు. నారాయణకు పాత కేడీ నొకడ్ని జత చేసేడు.

నికంగా ముప్పయ్ వేలంటే నిడుస్తాడు.


నిజమైన నేరస్థుడూ, ముప్పయ్ వేలూ దొరికి నప్పుడు ఆయన్ని పిలిచి కొంత చేతిలో పెట్టి పర్చుకు పోవచ్చును.

నెలరాయుడు మనసులో గట్టిగా నిశ్చయించు కున్నాడు.

నెలరాయుడు నిశ్చయించుకున్న ప్రకారం మొత్తం జరిగిపోయింది.

నాల్గు రోజుకల్లా మొత్తం సొమ్ము రామిరెడ్డి గారికి అప్పజెప్పటం, నారాయణను ఎముకలు విర గ్గొట్టి కేసు ఫైలు చెయ్యటం అంతా జరిగిపోయింది.

నారాయణకు బెయిల్ కూడా ఎవ్వరూ ఇవ్వక పోవటంతో అతన్ని జైల్లోనే ఉంచారు. తర్వాత ఎస్. పి. గారుమారిపోయారు. ఎం. ఎల్. ఏ. గారూ దిగిపోయేరు. అనుకోకుండా చాలా మార్పులు పాలనా వ్యవహారంగా జరిగాయి. ఎక్కడ మార్పులు ఎలా జరిగినా ... నారాయణ జైల్లోనే ఉన్నాడు. అతని




ఇద్దరూ కలిసి ఆ రాత్రి రామిరెడ్డిగా రింట్లో నేర్పుగా ప్రవేశించి, ఆయన కుటుంబాన్ని బెదిరించి బీరువా తాళాలు బలవంతంగా తీసుకుని బీరువాలో ఉన్న ముప్పయి వేలూ కాజేసి, మరుదినం చందూ పాన్ బ్రోకర్స్‌లో ఆ సొమ్మును దాచి ఎటో పరారీ అయినట్టూ, ఆ విషయాన్ని చందూ పాన్‌బ్రోకర్ ప్రొప్రైటర్ తనకు తెలియజేసినట్టూ, ఆ మేరకు నారాయుణ్ణే తను అరెస్టు చేసి కేసు ఫైల్ చేసినట్టూ మొత్తం రికార్డు చేసుకున్నాడు.

ఇప్పుడు చందూ పాన్ బ్రోకర్స్ ప్రొప్రయి టర్ తనకు ముప్పయ్ వేలూ ముట్ట జెప్పాలి. లేకుంటే అతని మీద మరో విధంగా కేసు నమోదు చెయ్యటం జరుగుతుంది.

అలా చెయ్యక తప్పదు. కేసు రామిరెడ్డిగారిది. యస్. పి. గారికి అత్యంత సన్నిహితుడు. ఎం. ఎల్. ఏ. గారికి మిత్రుడు. అయితే ఇక్కడ పాన్‌బ్రోకర్స్ ప్రొప్రయిటర్ కొంత గొడవ చేసి అఘోరిస్తాడు. వెయ్యా, రెండు వేలకూ పెద్దగా బాధపడడు.

కేసు నడుస్తూనే ఉంది!

•　•　•　•


జరిగిందంతా మనసులో మెదిలింది. నెల రాయుడు ఎస్. పి. గారి ముందు ఆ ఫైలుంచి ఎటెన్షన్‌లో నిలబడ్డాడు.

ఉపేంద్రనాథ్ నెలరాయుడ్ని అడిగాడు.

"అమెరికాలాంటి ఆధునికమైన దేశాల్లో టెక్నికల్‌గా, సైంటిఫిక్‌గా ఎంతో డెవలప్ అయి—ఇన్‌వెస్టిగేషన్‌కు సరిపడాపోలీసు యంత్రాంగం అత్యంత ఆధునికమైన పరికరాలతో పరిశోధ నలు చేస్తుంటేనే...చాలా కేసులు వారికి పరిష్కారం కాకుండా, నేరస్థుడు దొరకకుండా మిగిలి పోతున్నాయి. మీరు చూస్తే కేసును మూడు రోజులు తిరక్కుండా పట్టేస్తున్నారు. ఇదంతా మీా గొప్పేకదూ?'

"ఏదో శక్తివంచనలేకుండా ప్రయత్నం చేస్తాము, సార్!"

"వంచనలేకుండా కూడా చేస్తున్నారా?"




నెలరాయుడికి ఏం చెప్పాలో తోచలేదు. నోరా డించుకుంటే విషయం బయటికి వచ్చే ప్రమాద ముంటుందని.

"అంటే, సార్?"

"అంటే మరేంలేదు. ఈ కేసులో ఉన్న నారాయణ నిజమైన పేరన్నదేనా?"

"నిజమే, సార్! మనీ కూడా దొరికింది." నెల రాయుడు గట్టిగానే అన్నాడు.

"ఎవరిచ్చారు?"

"ప్రాసిక్యూటర్."

"నో...."

"మీరలా అంటే..."

"అసలు శ్రీ నారాయణ ఎవరు?"

"పేరు మోసిన దొంగ, సార్!"

"కాదు. మీరే అతన్ని దొంగను చేశారు. ఈ దొంగతనం నువ్వే చేసినట్టు అంగీకరించమని అతన్ని కొట్టారు. చిత్రహింసలకు గురి చేశారు. ఫలితంగా అతడంగీకరించక తప్పలేదు. అవునా?"

నెలరాయుడికి అయోమయమయ్యింది. సరిగ్గా అదే ఫైలు అడగటం, జరిగింది జరిగినట్టు అడగటం చూస్తుంటే ఏం మాట్లాడి ఆ విష యాన్ని ఎలా నమ్మించాలో తోచలేదు. తన అనుభవం ముందీ కుర్ర ఎస్. పి. ఎంతనుకున్నాడు. కానీ ఈ కుర్ర ఎస్. పి. అడుగుతున్న ఆ ప్రశ్న లకు తన అనుభవానికి ఎలా సమాధానం చెప్పాలో తోచటం లేదు.

యస్. పి. చెప్పటం మొదలెశారు.

"అవును. నువ్ సమాధానం చెప్పవు. నేరం నారాయణ కాదండీ చేసింది. నెలరాయుడు. అతను దొంగతనాలు మానేశానని చెబుతున్నా, పెళ్ళి చేసుకుని కష్టపడి బతుకుతానన్నా మీరు వినట్లే దున్నారు. గట్టిగా నాఎదురు తిరిగితే. ఆ పిల్లకే ఈ పోలీస్ స్టేషన్‌లో పెళ్ళి చేస్తా మన్నారు. ఫలితంగా వాడు భయపడి నేరం అంగీకరించాడు. కాదంటారా?"

ఉపేంద్రనాథ్ అలా అడిగేసరికి పోలీస్ స్టేషన్‌లో అంతా తీవ్ర బిగుసుకు పోయారు. అందరి ముఖాలూ నల్లబడినయ్!

నెలరాయుడు తన ఇన్‌స్పెక్షన్ తాలూకూ కలకంటున్నానేమో అనుకున్నాడు. హెడ్‌కానిస్టేబుల్ ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"అంతా ముందుకు రండి." ఉపేంద్రనాథ్ గర్జించాడు.

అంతా వచ్చి శిలాప్రతిమల్లా నిలుచుండిపోయారు

"చెబుతున్నాను వినండి! ఈ విషయాలన్నీ నా కెలా తెలుసని మీరు ఆశ్చర్య పోతున్నారు. నాకు తెలుసు. వినండి."

పూవులా వచ్చి రాయిలా మారిన యస్. పి. వంక అయోమయంగా చూస్తూ అంతా వినడా నికి చెవులు రిక్కించారు.

"రామిరెడ్డిగారికి ఒక అమ్మాయి ఉంది. ఆమె నాకు క్లాస్‌మేట్. నాకో మిత్రుడు సురేష్‌కూడా అదే క్లాసులో ఉండేవాడు. రెడ్డిగారి కుమార్తె నీరజ, సురేష్ ప్రేమించుకున్నారు. సురేష్‌కూడా ఆస్తిపరుడే. సినిమా లో లాగ రెడ్డిగారి కుమార్తె ఏ పేదవాడినో ప్రేమించిందనుకునేరు. తన అంతస్థు సరిపోయిన సురేష్‌నే ప్రేమించింది. ఎప్పుడూ క్లాసెస్‌కు ఎటెండయ్యే వాళ్ళు కాదు. విలాసంగా కాలం గడిపే వాళ్ళు. ఖరీదైన లాడ్జిలలోనే వాళ్ళు నిత్యం కనిపిస్తుండే వాళ్ళు. టూర్స్ ఎక్కువ. ప్రొఫెసర్లనుకూడా మనీ వెదజల్లి తమ వైపుకు తిప్పుకునే వారు.

అటెండెన్సు వారికి సరిపోయేది. పుస్తకాలు వాళ్ళెప్పుడూ చదవ లేదు. రాయబోయే పేపరు మాత్రమే చదివే వాళ్ళు. ఒకసారి మా అందరికీ వాళ్ళు పెద్ద విందు చేశారు. అదీ పెద్ద హోటల్లో చేశారు. ఆ విందుకు మేం అంతా హాజరయ్యాం. నేను సురేష్‌ను ఒక ప్రశ్న వేశాను.

'రేయ్, సురేష్. ఇంత మనీ మీ తల్లిదండ్రులు మీకు అడిగ్గానే ఇచ్చేస్తా రా' అని.

వాడు నవ్వి నాకు సమాధానం చెప్పాడు.

"ఇవ్వక్కర్లేదురా! బీరువాల్లో ఉంటుంది. తెచ్చేస్తాం. అసలు విషయం చెబుతున్నాను విను. నీరజ ముప్పయ్ వేల దాకా తెచ్చింది. వాళ్ళమ్మగారు ఎలాగో సర్ది చెబుతా నన్నారంట. ఆ సమయంలో నీరజ తండ్రి. అంటే నాకు కాబోయే మామగారు ఇంటి దగ్గర లేడంట. అది మరీ కలిసి వచ్చే చాన్స్."

నెలరాయుడు యస్. పి. అలా చెబుతుంటే నీరస పడిపోయాడు.

"తరవాత నేను యస్. పి. గా సెలక్టు అయ్యాను. ఖైదీలను ఇంటర్‌వ్యూ చేయాలనుకున్నాను. ఏయే పరిస్థితుల్లో వాళ్ళు నేరాల్లో, చిక్కున్నారో, ఎందుకు చేశారో, ఏయే శక్తులు వాళ్ళ నా విధంగా ప్రేరేపిం చాయో, వాళ్ళ సైకోఎనాలిసిస్ కోసం, మనం చెయ్యబోయే ఉద్యోగానికి ఒక అనుభవాన్ని సంత రించుకోవటం కోసం నేను విచారణలో ఉన్న ఖైదీ లనుకూడా ఒక్కొక్కర్నే అడిగాను. అప్పుడు నాకు నారాయణ తటస్థ పడ్డాడు. అతని మానసిక క్షోభను మొత్తం నా ముందుంచాడు. తన మేనత్త కూతురు కోసం మాత్రమే తానీ నేరాన్ని అంగీకరించా నని చెప్పుకున్నాడు.

తరవాత రామిరెడ్డిగారి కుమార్తె పెళ్ళిఅయింది. నేను రాలేక పోయాను. మీరంతా పోయి ఆ మాతన వధూవరుల్ని దీవించి వచ్చారు. మంచిని కోల్పోయి పెద్ద అవినీతికి లోనైన ఒక జంటను నువ్వు దీవించావ్! పెడు మంచి మంచి మార్గంలోకి వచ్చిన మరో జంటను నువ్ కర్కశంగా విడదీశావ్! నువ్ చేసిన ఆ దుర్మార్గానికి ఒక పేద జంట బలై పోయింది!

మిస్టర్, నెలరాయుడూ! దీనికి నువ్వేం సమా ధానం చెప్తావ్! నేను ఉద్యోగం లోకి రావటంతోనే మొదటిసారిగా చేసుకున్న ఇన్‌స్పెక్షన్ ఈ స్టేషన్ మాత్రమే. లేటు చేస్తే కోర్టు అతని కే శిక్ష విధిస్తుందోనని భయపడ్డాను.

ఇప్పుడు మనం నారాయణను వదిలి రామిరెడ్డి గారి కుమార్తెను కస్టడీలోకి తీసుకోవాలి. వాళ్ళ చేత నిజం చెప్పించి కేసును ఎత్తెయ్యించాలి. పద" అన్నాడు.

నెలరాయుడు ఒక్కసారి వణికి పోయాడు. మెల్లిగా అన్నాడు.

"సార్. రామిరెడ్డిగారి కుమార్తెనా. అది మనకు సాధ్యమా!"

"ఎందుక్కాదు. చట్టం అందరికీ ఒకటే.. నారాయణ మీదకు కర్కశంగా లేచిన నీ కాలు— దాన్నలా ఉంచు. కనీసం రామిరెడ్డిగారి అమ్మాయి విషయంలో నిజం తెలిశాక నైనా తల్లైనా సైకి లేవదా?ఎటు చట్టం పేదవాళ్ళ మీదికి కాళ్ళెత్తి పెద్ద వారిముందు తలలు వంచుకోమందా?" ఉపేంద్రనాథ్ గర్జించాడు.

"మీకు తెలీదు, సార్. వాళ్ళను ప్రజ లెన్ను కున్నారు."

"నో. ఆ ప్రజల న్యాయ పీఠానికి రక్షకులుగా మనల్ని ఎన్నుకున్నారు. ఓట్ల నాయకులు ఇవ్వు డొస్తారు. రేపు వెళతారు. కానీ మన భుజస్కంధాల మీద పవిత్రమైన న్యాయపీఠాన్ని మనం జీవితంలో అలిసిపోయే దాకా మొయ్యాలి. ఇప్పుడు నువ్ చేసింది సహించరాని నేరం. నిన్నూ, హెడ్‌కానిస్టేబుల్‌నూ సస్పెన్షన్‌లో ఉంచుతున్నాను."

ఉపేంద్రనాథ్ కళ్ళు ఎర్రగా మారాయి.

నెలరాయుడు దానికి భయపడ లేదు. మెదలకుండా ఉండిపోయాడు.

అతడు మనసులో అనుకున్నాడు.

'ఉపేంద్రనాథ్‌కు అనుభవం లేదు. న్యాయం అతనిదే కావచ్చు. కానీ అధికారం, ధనం తమవి. తమకు జయం తప్పదు.